క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరమని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. మాసాయిపేటకు చెందిన పాపని పోచమ్మ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్నారు. వైద్యఖర్చుల నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్‌నకు దరఖాస్తు చేసుకోగా, రూ.48 వేలు మంజూరయ్యాయి. ఆ చెక్కును పోచమ్మకు అందజేయాలని బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సర్పంచ్ మధుసూదన్‌రెడ్డికి అందజేశారు.

శివాజీ విగ్రహ ప్రతిష్ఠకు భూమిపూజ



భూమిపూజలో నేతలు

రామాయంపేట(మెదక్): మండలపరిధిలోని దంతేపల్లిలో ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ఠకు బుధవారం భూమిపూజ నిర్వహించారు. వచ్చే జయంతిలోగా శివాజీ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కల్ నాగేశ్వర్‌రావు, చంద్రశేఖర్‌రావు, రామారావు, పాపాజీరావు, రాజేందర్‌రావు, గ్రామ సర్పంచ్ సురేశ్, గొల్ల చిన్ననారాయణ, పాండునాయక్, శంకర్, ఆశయ్య పాల్గొన్నారు.

నాగవర్దన్ బాధ్యతల స్వీకరణ



వెల్దుర్తి(తూప్రాన్): తహసీల్దార్‌గా నాగవర్దన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వెల్దుర్తి తహసీల్దార్‌గా పనిచేస్తున్న సురేశ్‌కుమార్ సీసీఎల్‌ఏకు బదిలీ కావడంతో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న నాగవర్దన్‌కు పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

కొల్చారం(నర్సాపూర్): కంటివెలుగు ద్వారా దృష్టి లోపాన్ని సరి చేసుకోవాలని కొంగోడ్ సర్పంచ్ మంజుల ప్రజలను కోరారు. బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రమేష్, వైద్య సిబ్బంది శైలేందర్, కిషన్, గ్లోరీ ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి సౌజన్య పాల్గొన్నారు.

అమరులత్యాగాలు వృథాకానివ్వం

మెదక్‌జోన్: ఎస్సీ వర్గీకరణ సాధనలో అమరులైన 8 మంది మాదిగ నాయకులకు బుధవారం మెదక్‌లోని రాందాస్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజ్, ప్రభాకర్, మహేష్, ప్రవీణ్, కుమార్, సైదులు, ప్రవీణ్, రాజు, బాలు, సుమన్, గోపి, విజయ్, చింటూ, సంతు, సుధాకర్, వినయ్, సంజీవులు, నవీన్ పాల్గొన్నారు.

వెల్దుర్తిలో

వెల్దుర్తి(తూప్రాన్): ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులుబాసిన అమరుల త్యాగాలు వృథా కానివ్వమని ఎంఆర్‌పీఎస్ నేత యాదగిరి అన్నారు. మండల కేంద్రమైన మాసాయిపేటలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేడ్కర్ విగ్రహం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వామి, రమేశ్, దశరథ, సంతోష్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజలో నేతలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు.

నర్సాపూర్: శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీమాత ఆలయ నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. పట్టణంలోని శ్రీ వీరభద్రస్వామి ఆలయం పక్కన ఉన్న స్థలంలో చేపట్టిన పూజాకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, కౌన్సిలర్ అశోక్‌గౌడ్, జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు బి.శ్రీనివాస్‌గుప్తాతో పాటు సంఘం నాయకులు పైడి శ్రీధర్‌గుప్తా, నోములపాండురంగం, రేక వెంకన్న, ఇమ్మడి శ్రీనివాస్‌గుప్తా, మల్లేశం, హరీష్, సొల్లేటి చంద్రశేఖర్, నోముల శ్రీనివాస్, భైరయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షే

అర కిలోమీటర్ నడవాల్సిందే...
- వృద్ధులు..దివ్యాంగుల అవస్థలు
- కొత్త పంచాయతీ భవనం ఇవ్వకుండా అడ్డుకున్న నేతలు



నడుచుకుంటూ వస్తున్న ఓ వృద్ధుడు



ముస్లాపూర్ కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న వృద్ధులు

అల్లాదుర్గం(మెదక్): కంటి వెలుగు శిబిరాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినా...కొందరి తీరు కారణంగా వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు దాపురించాయి. కంటి వెలుగు పరీక్ష చేయించుకోవడానికి అర కిలోమీటరు నడిచివెళ్లాల్సి వస్తోంది. మొదట్లో గ్రామపంచాయతీ భవనంలో క్యాంపు ఏర్పాటుకు అనుమతి ఇచ్చినా, ప్రారంభం రోజున కొందరు అడ్డు తగలడంతో శిబిరాన్ని పాఠశాలకు తరలించాల్సి వచ్చింది.

- గడిపెద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని ముస్లాపూర్ గ్రామంలో ఫిబ్రవరి 24వ తేదీన జెడ్పీ పాఠశాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది గ్రామానికి అరకిలోమీటరు దూరంలో ఉంది. వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది అంతదూరం నడవలేక కంటి పరీక్షలు చేయించుకోవడం లేదు.
- ముస్లాపూర్ గ్రామంలో కొత్తపంచాయతీ భవనం నిర్మించారు. ఇక్కడ క్యాంపు ఏర్పాటుకు సర్పంచ్ అనుమతి ఇవ్వడంతో 24వ తేదీనే ఆరోగ్య సిబ్బంది అక్కడకు వెళ్లారు. అయితే ఇది కొత్త భవనమని, ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభోత్సవం చేయిస్తామని కొందరు స్థానిక బీఆర్‌ఎస్ నేతలు అభ్యంతరం చెప్పారు. దీంతో ఆరోగ్య సిబ్బంది పాఠశాల భవనంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నారు.
- ఇప్పటికైనా అధికారులు, రాజకీయనేతలు స్పందించి ఊరి మధ్యలో అందరికీ అనువుగా ఉండేచోట కంటివెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కూసుంట.. కూసుంట వచ్చిన



కళ్ల పరీక్ష చేయించుకోవడానికి కూసుంట..కూసుంట వచ్చిన. ఊర్లో లేదు..చాలాదూరంలో ఉండడంతో రావడానికి అలసట వచ్చింది. చాలా ఇబ్బంది అయ్యింది. దగ్గర్లో పరీక్షలు చేస్తే బాగుండేది. – లచ్చమ్మ , వృద్ధురాలు

పాఠశాలల్లో ఘనంగా 'స్వయంపాలన'

రామాయంపేట(మెదక్): మండలపరిధిలోని సుతారిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. ఎంఈఓగా రాంచరణ్, పాఠశాల హెచ్‌ఎం అలేఖ్య, ఉపాధ్యాయులుగా అంకిత, అనుష్క, మౌనిక, రమణ, అంకిత్, భానుప్రసాద్, రాజేశ్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల మెచ్ ఎం సొంగని యాదగిరి, ఉపాధ్యాయులు బాపురెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనివాస్, అనిల్‌కుమార్, మమత, ఎస్ఎంసీ చైర్మన్ శంకర్ పాల్గొన్నారు.

అల్లాదుర్గంలో....

అల్లాదుర్గం(మెదక్): విద్యార్థులే ఉపాధ్యాయులయ్యారు. మండల పరిధిలోని వెంకట్‌రావ్‌పేట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం జరుపుకున్నారు. డీఈఓగా అభినయ్, హెచ్‌ఎంగా అర్చన, పీఈటీ శివకుమార్ టీచర్లుగా వీరేశ్, ఇందూ, పావని, కీర్తన, శృతిలు బాధ్యతలు నిర్వర్తించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ప్రవీణ్‌కుమార్, పాఠశాల చైర్మన్ పోచేందర్ పాల్గొన్నారు.

ముసాపేట పాఠశాలలో...

నర్సాపూర్ రూరల్: మండలపరిధిలోని మూసాపేట ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. డీఈఓగా మణివర్ధన్, ఎంఈఓగా సంపత్, ఉపాధ్యాయులుగా శిరీష, ఇందు, శైలజ, నిఖిల, శ్రీ హర్షిత్, రక్షిత, రేష్, సాయికుమార్, అనిలీష్ వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ లావణ్య రవి, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు వినోద్, రుక్మిణి, శంకరాచారి బహుమతులు అందజేశారు.



చిన్నశంకరంపేట ప్రాథమికపాఠశాలలో స్వయంపాలనలో విద్యార్థులు

పాపన్నపేటలో..

పాపన్నపేట(మెదక్): మండల పరిధిలోని నాగ్సాన్‌పల్లి, యూసుఫ్‌పేట, పాపన్నపేట పెద్ద హరిజనవాడ పాఠశాలల్లో స్వయంపాలన దినోత్సవాలు జరిగాయి. విద్యార్థులు డీఈఓలు, ఎంఇఓలు, హెచ్‌ఎంలు, టీచర్లుగా బాధ్యతలు నిర్వర్తించారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం జరుపుకున్నారు. హెచ్‌ఎంగా హర్షిక, అక్షయ, డీఈఓగా అర్జున్, ఎంఈఓగా మనోధర్, పీఈటీగా మనోజ్, ఉపాధ్యాయులుగా నిఖిత, లక్ష్మి, ఫర్హానా, ఆఖిల, యశ్వంత్, భరత్, బిక్షపతి వ్యవహరించారు.

జంగరాయిలో...

జంగరాయి ప్రాథమికొన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా అక్షయ, డీఈఓగా సిద్ధు, ఉపాధ్యాయులుగా కార్తీక్, అనిల్, సాయికిరణ్, జస్వంత్, ప్రకాష్, అక్షర, పూజ, రమ్య, వైష్ణవి, సోని, భార్గవి, సంతోష వ్యవహరించారు. గ్రామ సర్పంచ్ బందెల జ్యోతి ప్రభాకర్, హెచ్‌ఎం గంగారావు విద్యార్థులను అభినందించారు.



స్వయంపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు



అల్లాదుర్గం: వెంకట్‌రావ్‌పేట యూపీఎస్‌లో విద్యార్థుల స్వయం పాలన దినోత్సవం

టేక్మాల్‌లో...

టేక్మాల్ (మెదక్): మండలంలోని బొడమట్పల్లిలో స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డీఈఓగా శ్రీధర్, ఎంఈఓగా అనుశ్రీ, హెచ్ ఎం గా సాత్విక ఉపాధ్యాయులుగా శివశ్రీ, అఖిల, రజిత, మనోజ్ఞ, సుప్రియ, శ్రీజ, అక్షర, నాగరాజు, యశ్వంత్, రిహాన్ వ్యవహరించారు. హెచ్‌ఎం ఎండీ అబ్దుల్ సాజిద్ పాష ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు.

అగ్గి తెగులు నివారణపై అవగాహన

వరి పొలాలను పరిశీలించిన ఏఓ

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలపరిధిలోని జప్తిశివనూర్‌లో తెగులు సోకిన వరిపొలాన్ని బుధవారం మండల వ్యవసాయ అధికారి యాదగిరి సందర్శించారు. పంటకు అక్కడక్కడ అగ్గితెగులు వ్యాపించిందని, తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. పోషకలోపంతో ఆకుల రంగుమారుతున్నాయని, ఫార్ములా నాలుగు లేదా ఫార్ములా ఏడు మందును వరిపైరుపై పిచికారీ చేయాలన్నారు. అగ్గితెగులు వ్యాపించిన పైరుఆకులపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయని, దీంతో వరి ఎండుదశకు చేరుతుందన్నారు. అగ్గితెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు నీటిలో కలిపి పంటపై పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దివ్య, రైతులు పాల్గొన్నారు.



వరిని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి యాదగిరి, తదితరులు

గ్యాస్‌ధర పెంపుపై నేడు నిరసన

శివ్వంపేట(నర్సాపూర్): కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధరను పెంచినందుకు నిరసన శుక్రవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్‌రామిరెడ్డి అన్నారు. సామాన్యుడి నడ్డి విడిచేలా పీఎం నరేంద్రమోదీ గ్యాస్ ధరలను పెంచడం దారుణం అన్నారు. అందుకు నిరసనగా కేటీఆర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఆందోళన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులుఅధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

పుస్తెమెట్టెలు అందజేత



పుస్తెమెట్టెలు అందజేస్తున్న దృశ్యం

నిజాంపేట(మెదక్): నిజాంపేట జెడ్పీటీసీ సభ్యుడు పంజా విజయ్‌కుమార్ జన్మదిన సందర్భంగా బచ్చురాజుపల్లిలోని నిరుపేద ఆడపడుచుకు పుస్తెమెట్టెలు అందజేశారు. సుంచు కమల-స్వామి కూతురు స్వాతి వివాహం సందర్భంగా బుధవారం విజయ్‌కుమార్ అనుచరులు పుస్తెమెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గరుగుల శ్రీనివాస్, చిన్నబోయిన నర్సింలు, గేరుగంటి బాబు, జీపీ.స్వామి, బూరుగుపల్లి లక్ష్మణ్, గరుగుల ప్రవీణ్, సుంచు రాజశేఖర్, చామర్తి భాస్కర్, గాజులపల్లి రాజు పాల్గొన్నారు.

పోలీస్.. ఫోన్‌నంబర్లు మారాయి

మెదక్ మున్సిపాలిటీ: జిల్లాలోని పోలీసు అధికారుల అధికార ఫోన్‌నంబర్లు మారాయని మెదక్ ఎస్పీ రోహిణి ప్రియదర్శిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మారిన నంబర్లను గుర్తించి కొత్త నంబర్లకు ఫోన్ చేయాలన్నారు. ప్రజలు అసౌకర్యానికి గురికావొద్దన్నారు.

జిల్లాఎస్పీ	8712657870
జిల్లా అదనపు ఎస్పీ	8712657871
జిల్లా అదనపు ఎస్పీ ఆపరేషన్స్	8712657872
మెదక్ డీఎస్పీ	8712657874
మెదక్ డీఎస్పీ ఆఫీస్	8712657931
తూప్రాన్ డీఎస్పీ	8712657875
తూప్రాన్ డీఎస్పీ ఆఫీస్	8712657932
ఏఆర్ డీఎస్పీ	8712657876
ఏఆర్ డీఎస్పీ ఆఫీస్	8712657933
సీఐ డీసీఆర్‌బీ	8712657878
ఎస్‌బీ సీఐ	8712657879
ఇంటెలిజెన్స్ సీఐ	8712657880
మెదక్ పట్టణ సీఐ	8712657881
మెదక్ పట్టణ సీఐ ఆఫీస్	8712657938
మెదక్ పట్టణ ఎస్ఐ–1	8712657910
మెదక్ పట్టణ ఎస్ఐ–2	8712657911

రామాయంపేట సర్కిల్ :	
రామాయంపేట సర్కిల్	8712657936
సీఐ రామాయంపేట	8712657886
ఎస్ఐ–1 రామాయంపేట	8712657898
ఎస్ఐ చేగుంట	8712657905
ఎస్ఐ శంకరంపేట్–ఆర్	8712657906
ఎస్ఐ నార్సింగి	8712657908
ఎస్ఐ నిజాంపేట్	8712657909
ఎస్ఐ రామాయంపేట	8712657900

తూప్రాన్ సర్కిల్	
తూప్రాన్ సర్కిల్	8712657934
సీఐ తూప్రాన్	8712657882
ఎస్ఐ తూప్రాన్	8712657891
ఎస్ఐ–2 తూప్రాన్	8712657913
ఎస్ఐ మనోహరాబాద్	8712657893
ఎస్ఐ వెల్దుర్తి	8712657896
ఎస్ఐ శివంపేట్	8712657904

అల్లాదుర్గం సర్కిల్	
అల్లాదుర్గం సర్కిల్ ఆఫీస్	8712657939
సీఐ అల్లాదుర్గం	8712657884
ఎస్ఐ అల్లాదుర్గం	8712657899
ఎస్ఐ పెద్ద శంకరంపేట్	8712657901
ఎస్ఐ టేక్మాల్	8712657895
ఎస్ఐ రేగోడ్	8712657902

నర్సాపూర్ సర్కిల్	
నర్సాపూర్ సర్కిల్ ఆఫీస్	8712657937
సీఐ నర్సాపూర్	8712657885
ఎస్ఐ నర్సాపూర్	8712657889
ఎస్ఐ కౌడిపల్లి	8712657907
ఎస్ఐ చిలప్‌చెడ్	8712657894

మెదక్‌రూరల్ సర్కిల్			
మెదక్ రూరల్ సర్కిల్ ఆఫీస్	8712657935	రేగోడ్ పోలీస్‌స్టేషన్	8712657950
సీఐ మెదక్ రూరల్	8712657883	అల్లాదుర్గం పోలీస్‌స్టేషన్	8712657951
ఎస్ఐ మెదక్ రూరల్	8712657892	కొల్చారం పోలీస్‌స్టేషన్	8712657952
ఎస్ఐ–2 మెదక్ రూరల్	8712657912	శివ్వంపేట పోలీస్‌స్టేషన్	8712657953
ఎస్ఐ కొల్చారం	8712657903	చేగుంట పోలీస్‌స్టేషన్	8712657954
ఎస్ఐ పాపన్నపేట	8712657897	శంకరంపేట–ఆర్ పోలీస్‌స్టేషన్	8712657955
ఎస్ఐ హవేలిఘనాపూర్	8712657890	కౌడిపల్లి పోలీస్ స్టేషన్	8712657956
తూప్రాన్ పోలీస్‌స్టేషన్	8712657942	నార్సింగి పోలీస్‌స్టేషన్	8712657957
పాపన్నపేట పోలీస్‌స్టేషన్	8712657943	నిజాంపేట్ పోలీస్‌స్టేషన్	8712657958
రామాయంపేట పోలీస్‌స్టేషన్	8712657944	నర్సాపూర్ పోలీస్‌స్టేషన్	8712657960
చిలప్‌చెడ్ పోలీస్‌స్టేషన్	8712657945	మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్	8712657961
టేక్మాల్ పోలీస్‌స్టేషన్	8712657946	మెదక్ రూరల్ పోలీస్‌స్టేషన్	8712657959
హవేళిఘనపూర్ పోలీస్‌స్టేషన్	8712657947	మెదక్‌టౌన్ పోలీస్‌స్టేషన్	8712657962
శంకరంపేట–ఎ పోలీస్ స్టేషన్	8712657948	పోలీస్ కంట్రోల్ రూమ్	8712657923
వెల్దుర్తి పోలీస్‌స్టేషన్	8712657949	జిల్లా షీ టీం	8712657927
		భరోసా సెంటర్ ఇన్‌చార్జ్	8712657928

స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న సర్పంచ్ మంజుల



స్టడీమెటీరియల్ అందజేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్

కొల్చారం(నర్సాపూర్): మండల పరిధిలోని కొంగోడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు సర్పంచ్ మంజుల చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యాజాజ్ సుల్తానా పాల్గొన్నారు.

అల్లాదుర్గంలో...

అల్లాదుర్గం(మెదక్): టెన్త్ విద్యార్థులకు ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్టు ఎంఈఓ బుచ్చనాయక్ చెప్పారు. బుధవారం అల్లాదుర్గం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన సందర్శించారు.బాలికలకు అందిస్తున్న భోజనం, సరుకులను, బియ్యం పరిశీలించారు. ప్రభుత్వం సరఫరా చేసిన స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.

చేగుంటలో...

చేగుంట(తూప్రాన్): మండలపరిధిలోని రెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు బుధవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, హెచ్‌ఎం దేవయ్య పాల్గొన్నారు.

– చేగుంట మోడల్ పాఠశాలలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ గోవింద్ ఆత్మారాం పంపించిన పెన్నులను పదోతరగతి విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు నిజాంపేట ఎంపీటీసీ సభ్యురాలు పప్పుల లహరి స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మహేందర్, చారి, రవీందర్ రెడ్డి, మంజుల, కవిత, అలీ తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట ప్రభుత్వ కళాశాలలో గ్రూప్ ఫోర్ అభ్యర్థులకు సేవ్ ద గర్ల్ చైల్డ్ సంస్థ వ్యవస్థాపకుడు నవాబు శివకుమార్‌గౌడ్ సహకారంలో స్టడీ మెటీరియల్ అందించారు. బుధవారం ప్రిన్సిపాల్ నాగేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ రాజిరెడ్డి, ఉపసర్పంచ్ జీవన్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ గ్రామగ్రామాన సీసీ రోడ్లు

మనోహరాబాద్(తూప్రాన్): ప్రభుత్వం ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతోందని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతశేఖర్‌గౌడ్ అన్నారు. బుధవారం గౌతోజీగూడెంలో ఉపాధి నిధుల ద్వారా చేపట్టే సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రేణుకుమార్ పాల్గొన్నారు.

◆ అధిక మార్కులు సాధిస్తే బహుమతులు

నర్సాపూర్: అధిక మార్కులు తెచ్చుకునే విద్యార్థులకు నగదు బహుమతులు అందచేస్తానని మున్సిపల్ చైర్మన్, అజయ్ యాదవ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మురళీయాదవ్ ప్రకటించారు. నర్సాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన స్టడీ మెటీరియల్‌ను ఆయన పంపిణీ చేశారు. పదికి పది జీపీఏ సాధించే ఒక్కో విద్యార్థికి రెండు వేల రూపాయల నగదు బహుమతి అందచేస్తానన్నారు.

◆ విద్యార్థులు కష్టపడితేనే భవిష్యత్

పెద్దశంకరంపేట(మెదక్): విద్యార్థులు కష్టపడితేనే బంగారు భవిష్యత్ ఉంటుందని ఇన్‌చార్జ్ ఎంఈఓ బుచ్చానాయక్ అన్నారు. బుధవారం ముసాపేట ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్‌సీ విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ఆయన పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఉత్తులూర్‌లో మన ఊరు–మన బడి పనులు, దానంపల్లిలో మధ్యాహ్న భోజనం, మక్తలక్ష్మాపూర్‌లో విద్యార్థుల హాజరుశాతం, రికార్డులను పరిశీలించారు.

◆ 'నార్సింగి'సమావేశం వాయిదా

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మరోమారు వాయిదాపడింది. మొదటగా మంగళవారం జరగాల్సి ఉండగా, కోరం లేకపోవడంతో బుధవారానికి వాయిదాపడింది. బుధవారం కూడా ఎంపీటీసీలు, సర్పంచ్‌ల్లో ఏ ఒక్కరూ హాజరుకాలేదు. దీంతో కోరం లేక సమావేశాన్ని వాయిదా వేసినట్టు ఎంపీపీ చిందం సబిత తెలిపారు.

◆ నార్సింగి ఆర్యవైశ్యసంఘం కార్యవర్గం

రామాయంపేట(మెదక్): నార్సింగి పట్టణ ఆర్యవైశ్యసంఘం సభ్యులు బుధవారం సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎర్రం శ్రావణ్‌కుమార్ (బాబీ), ఉపాధ్యక్షునిగా చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా రాజూరి గురుపాదం, కోశాధికారిగా గజవాడ సంతోష్, సహాయ కార్యదర్శిగా రవీందర్‌ను ఎన్నుకున్నారు.

◆ ముగిసిన గీతా మందిర పంచదశ వార్షికోత్సవం

తూప్రాన్: పట్టణంలోని గీతామందిర పంచదశ వార్షిక వేడుకలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా రుద్రహవనం, నవగ్రహ హోమాలు, మహా పూర్ణాహుతి, కలశోద్వాసన తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రుక్మిణీకృష్ణుల కల్యాణోత్సవం భక్తజనుల సమక్షంలో వైభోవోపేతంగా జరిగింది శ్రీమాధవనంద సరస్వతీ స్వామి అనుగ్రహభాషణ చేశారు.

◆ కంటి వెలుగు వరం

కౌడిపల్లి(నర్సాపూర్): తండావాసులకు కంటి వెలుగు వైద్యశిబిరం వరమని ఎంపీపీ రాజునాయక్ తెలిపారు. బుధవారం హరిచంద్‌తండాలో శిబిరాన్ని ఎంపీపీ రాజునాయక్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లక్యనాయక్, జెడ్పీటీసీసభ్యురాలు కవితఅమర్‌సింగ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సార రామాగౌడ్ పాల్గొన్నారు.

◆ టీపీటీఎఫ్ ప్రచారం

చేగుంట(తూప్రాన్): హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వినయ్‌బాబు తరపున టీపీటీఎఫ్ నేతలు బుధవారం ప్రచారం నిర్వహించారు. మక్కరాజీపేట, చందాయిపేట, రెడ్డిపల్లి, వడియారం, చేగుంట ఉన్నత పాఠశాలల్లో ప్రచారంలో పాల్గొన్న వారిలో కొండల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి విఠల్‌రెడ్డి, సింహాచలం ఉన్నారు.

◆ రైతు కుటుంబాలకు అండగా ఉంటాం

కొల్చారం(నర్సాపూర్): రైతు కుటుంబాలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని జెడ్పీటీసీ సభ్యురాలు ముత్యంగారి మేఘమాల అన్నారు. బుధవారం వరిగుంతం గ్రామంలో రైతులు ఆకుల మరియమ్మ, పుట్టి ఆంజనేయులు మరణించగా, వారి కుటుంబ సభ్యుల పరామర్శించి, అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

◆ ఆర్థిక సాయం

రామాయంపేట(మెదక్): పట్టణానికి చెందిన తుడుం దాసు ఇటీవల మృతిచెందగా, ఆయన కుటుంబ సభ్యులను బుధవారం డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్యాంరెడ్డి, చింతల యాదగిరి, నాగులు, భైరంకుమార్, మహేందర్‌రెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

◆ బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల బాలల పరిరక్షణ కమిటీని బుధవారం ఐసీడీఎస్ అధికారులు ఏర్పాటు చేశారు. ఎంపీపీ రాజునాయక్ చైర్మన్‌గా, సీడీపీఓ హేమభార్గవి కన్వీనర్‌గా ఎంపీడీఓ శ్రీనివాస్ కార్యదర్శిగా ఉండగా, ఎంఈఓతోపాటు ఇతరులు సభ్యులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శశికళ, లక్ష్మి, డీసీపీఓ కరుణశీల, మధుకర్, నాగరాజు పాల్గొన్నారు.

◆ సైన్స్‌డే పోటీలు

చేగుంట(తూప్రాన్): చేగుంట మోడల్ పాఠశాలలో సైన్స్‌డే పురస్కరించుకొని రంగోలీ పోటీలు బుధవారం నిర్వహించారు. సైన్స్ అంశాలకు సంబంధించిన ముగ్గులను విద్యార్థులు వేశారు. గురువారం క్విజ్‌పోటీలు నిర్వహించి సైన్స్‌డే ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి తెలిపారు.

◆ అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలి



మెదక్‌జోన్: ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, ఐసీడీఎస్‌కు సరిపడా బడ్జెట్ ఇవ్వాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మెదక్ ప్రాజెక్ట్ పరిధిలో ర్యాలీ నిర్వహించి రాందాస్ చౌరస్తాలో రాస్తారోకో చేశారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్‌ను రెగ్యులర్ శాఖగా గుర్తించడం లేదన్నారు. రాస్తారోకో అనంతరం నాయకులను అరెస్ట్ చేసి తర్వాత విడుదల చేశారు.

◆ శక్తిపీఠంలో పూజలు

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేటలో కొలువైన బగలాముఖీ శక్తిపీఠంలో గాయకుడు రామాచారి బుధవారం పూజలు నిర్వహించారు. అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆయన వెంట బగలాముఖీ ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఉన్నారు.